





**సుట్లూరు శ్రీనివాసులు**

జర్నలిస్టు


| | | |
|---|---|---|
| జన్మస్థలం | : | పుదిపట్ల గ్రామం<br>చౌడేపల్లె మండలం<br>చిత్తూరు జిల్లా - 517 257. |
| తల్లిదండ్రులు | : | శ్రీమతి సుట్లూరు జానకమ్మ గారు,<br>కీ॥శే॥ శ్రీ సుట్లూరు మునస్వామి గారు |
| విద్యాభ్యాసం | : | ఎం.ఏ.,ఎం.ఫిల్., (ఎల్.ఎల్.బి) |
| వృత్తి | : | ప్రభుత్వశాఖలో ఉద్యోగం |
| అనుభవం | : | గ్రామీణాభివృద్ధితోపాటు పాత్రికేయ వృత్తిలో రెండు దశాబ్దాల అనుభవం. |
| అముద్రిత రచనలు | : | పుంగనూరు ప్రాశస్త్యం, పుంగపురి రాజకీయ ప్రస్థానం **(1952-2009)**, పుంగపురి రత్నాలు, సాహితీ కుసుమాలు, సుగుటూరు గంగమ్మజాతర, ఆలయాలు-అద్భుత కట్టడాలు, బోయకొండ గంగమ్మ చరిత్ర, పేదల పాలిటపెన్నిధి నందివెలుగు ముక్తేశ్వరరావు, నా ఆదర్శ గురువులు |

# తీపి గుర్తు

(చారిత్రక)



**రచయిత**


సుట్లూరు శ్రీనివాసులు ఎం.ఏ., ఎం.ఫిల్., (ఎల్.ఎల్.బి)

# తీపిగుర్తు

(చారిత్రక)

రచయిత

సుట్లూరు శ్రీనివాసులు ఎం.ఏ.,ఎం.ఫిల్.,(ఎల్.ఎల్.బి)

ప్రచురణ

స్ఫూర్తి బుక్ హౌస్ ప్రచురణలు

పుంగనూరు

ఫోన్ : 9493372709

**తీపిగుర్తు**
**(చారిత్రక)**

**సుట్లూరు శ్రీనివాసులు**

ప్రథమ ముద్రణ : **2009**


ప్రతులు : **1000 కాపీలు**

వెల : **రు. 10.00**

ప్రతులకు
**కె. ఉదయ్‌కుమార్**
శ్రీ శాంతి ఫొటోస్టుడియో,
మున్సిపల్ బస్టాండు,
**పుంగనూరు.**
సెల్ : 9490920550

ముద్రణ
**విజయవాణి ప్రింటర్స్,**
**చౌడేపల్లె - 517 257.**
చిత్తూరు జిల్లా,
ఫోన్ : 08581-256234

# అంకితం



జన్మనిచ్చిన తల్లిదండ్రులు శ్రీమతి సుట్లూరు జానకమ్మ,

కీ.శే. సుట్లూరు మునస్వామి (చిన్నన్న) గారి

పాదపద్మములకు నమస్సులతో ...

## నా మాట

సామాజిక సేవ, గ్రామీణాభివృద్ధిలో ఉడుతా భక్తి మేర పనిచేస్తూ రెండు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో ఓనమాలు నేర్చుకున్నాను. సామాజిక స్పృహ, పత్రికారచన, చారిత్రక ఆధారాలు, గ్రంథాలు, పుస్తకాల సేకరణ అలవాటుగా చేసుకున్నాను. జమిందారీ సంస్థానంలో నేటి పుంగనూరు నియోజక వర్గంలో అందరిలో నేనొక్కణ్ణి అనిపించుకోవడం కంటే ఏ రంగంలో పనిచేసినా వినూత్నంగా, మార్గదర్శకంగా, ఆదర్శంగా తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలన్నదే నా లక్ష్యం, ధ్యేయం. కష్టించి పనిచేసి పనిచేస్తున్న సంస్థకు, ప్రదేశానికి, నాకు గుర్తింపు తీసుకురావడంలో కొంత వరకు సఫలీకృతుడయ్యానని మాత్రం చెప్పగలను. రెండు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో గడించిన అనుభవంతో పుంగనూరు చారిత్రక అంశాలను, ఆధారాలను, పుస్తకాలను సేకరించగలిగాను. సరిగ్గా రెండేళ్ల క్రితం క్రిస్మస్‌కు మూడురోజులకు ముందు "తీపిగుర్తు" పేరుతో పుస్తక రూపంలో తీసుకురావాలని ప్రయత్నించాను. సాంకేతిక సమస్యలతో పుస్తక ప్రచురణ అర్థాంతరంగా ఆగిపోయినది. మళ్లీ రెండేళ్ల తరువాత పుస్తకరూపంలో తీసుకు రావడానికి చేసిన ప్రయత్నమే ఈ తీపిగుర్తు. పుస్తకావిష్కరణకు అడిగిందే తడువుగా సమ్మతించి తన అమూల్యమైన సమయాన్ని కేటాయించినందులకు రాష్ట్ర అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖామాత్యులు డాక్టర్ పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి M.A., Ph.D. గారికి సర్వదా కృతజ్ఞుణ్ణి.

జర్నలిజంలో ఓనమాలు నేర్పించిన పూజ్యులు గుండాల రామకృష్ణయ్య గారికి, పుస్తక సమీక్ష రాసి నన్ను ప్రోత్సహిస్తున్న మాబడి - పాఠశాల సంపాదకులు డాక్టర్ జి. రమేష్ బాబు గారికి.. నా అముద్రిత రచనల ప్రచురణల కోసం సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న చెంచుల మురళీధర్ గారికి... సాహిత్యాభిలాషులు శ్రీ నయనారి చిన్నప్పగారికి, శ్రీ జి. రవీంద్ర గారికి... దాసరి కృష్ణారెడ్డి గారికి... డాక్టర్ పణతుల రామేశ్వర శర్మగారికి... శ్రీ ఆర్. భరత్ భూషణ్ గారికి... పుస్తకాన్ని అందంగా ముద్రించి ఇచ్చిన శ్రీ యుతులు, పూజ్యులు నాయుని గురుశేఖరమూర్తి గారికి, నాయుని చంద్రశేఖర్ మూర్తి గారికి, నాయుని కృష్ణమూర్తి గారికి సోదర సమానులు శ్రీ నాయుని సుధాకరమూర్తి గారికి ప్రత్యేక నా ఈ ధన్యవాదములు.

చారిత్రక ఆధారాల సేకరణ, పరిశోధన, ప్రచురణల కోసం నా ప్రయత్నానికి సంపూర్ణ సహకారాలందిస్తూ... విధి నిర్వహణలో నా ప్రభుత్వ ఉద్యోగంలో క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నా నన్ను భరిస్తున్న నా సతీమణి ఎం. గాయత్రి M.Sc., M.A., M.Ed. (School Asst. (PS), ZPG High School పుంగనూరు) కి ప్రత్యేకంగా ఇక చెప్పాల్సిందేమీ లేదు.

Dr. PEDDIREDDI RAMACHANDRA REDDY,
M.A., Ph.d
Minister for Forests, Environment, Science & Technology

D-Block, 1st Floor, Room No. 260,
A.P. Secretariat, Hyderabad-500 022.
Off : +91-40-2345 4063
Off : +91-40-2345 3894
Res. : Quarter No.3, Road No 12,
Banjara Hills, Hyderabad.



## సందేశం

చారిత్రక చిహ్నాలకు, ఆలయాలకు, అద్భుత కట్టడాలకు పెట్టింది పేరు పుంగనూరు. శతాబ్దాల చరిత్ర కలిగిన పుంగనూరు నియోజక వర్గంలో పుట్టడం నా అదృష్టం. అభిమానానికి, సహనానికి మన ప్రాంత ప్రజలు గురించి చెప్పనలవి కాదు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మూడు మతముల వారిని మురిపించి, మెప్పించిన పుంగనూరు పరమ పవిత్ర స్థలం. మూడు వందల ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా మార్లపల్లెకు చెందిన వెంకటమ్మ (సవరమ్మ) క్రైస్తవ మతాన్ని స్వీకరించడం నిజంగా విశేషమే. అంతటి ప్రాధాన్యత గల చారిత్రక అంశాన్ని పుస్తక రూపంలో తీసుకు వచ్చిన జర్నలిస్టు సుట్లూరు శ్రీనివాసులుకు నా అభినందనలు. పుంగనూరుకు సంబంధించి మరిన్నో చారిత్రక గ్రంథాలు వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ.....

తేది : 21.12.09

(డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి)




మార్లపల్లి దేవాలయం

మీకు తెలుసా 1860లో జమిందారీ ప్యాలస్ (రాజప్రసాదం) నిర్మించారు.



# క్రీస్తు కృపకు నోచుకున్న పుంగనూరు

మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు తెలుగునాట తొలి క్రీస్తు తోట చిత్తూరు జిల్లాలో అదీ పుంగనూరుకు అతి సమీపంలో ఉండే మార్లపల్లెలో వెలసిందనే సువార్తను పాత్రికేయ మిత్రుడు శ్రీ సుబ్బూరు శ్రీనివాసులు రాసిన పుస్తకం ద్వారా నేను తెలుసుకోవడం విస్మయాన్నే కాదు ఎంతో సంతోషాన్ని కూడా కలిగించింది.

మన రాష్ట్రంలో క్రైస్తవ మత వ్యాప్తికి నాందీ బీజాలు 300 ఏళ్ళ క్రిందట మార్లపల్లెకు చెందిన వెంకటమ్మ అనే మహిళ ద్వారా పడ్డాయని వింటుంటే నమ్మశక్యం కాకుండా ఉంది. సముద్ర తీర ప్రాంతాలలో వెలసిన పట్టణాల ద్వారా మత మార్పిడులు సాధారణంగా జరుగుతాయి. అటువంటిది మార్లపల్లె అనే గ్రామంలో ఒక విశ్వస్త క్రైస్తవ మతాన్ని స్వీకరించి తన నలుగురు కుమారులకు సైతం జ్ఞానస్నానాన్ని - బాప్తిజమ్‌ను - ఇప్పించి క్రైస్తవ మత బీజాలు దృఢంగా నాటి నేడు కోట్లాది మంది క్రైస్తవులు వెలకొనేలా చేయడం ఒక చారిత్రక వాస్తవం. వెంకటమ్మ కాలక్రమంలో సవరమ్మగా మారినా ఆమె ద్వారా కాలూనిన క్రైస్తవ మతం మహావట వృక్షమై పుంఖాను పుంఖాలుగా ఊడలు దీయడం సంతోషాన్ని కలిగించే విషయం.

ఇదంతా ఒక మహిమలాగా తోస్తుంది. ఈ మహిమ 1701లో జరగడం యాదృచ్ఛికం. అది గిన్నీస్ బుక్ రికార్డ్‌గా నిలబడడం కంటికి కనిపిస్తున్న అంశం. ఈ విషయాన్ని శ్రీ నయనారి చిన్నప్ప 'భారత మిత్రం' అనే ప్రబోధపత్రికలో పరిశోధనా వ్యాసంగా ఆవిష్కరించారు. అంతకు ముందు శ్రీ పామిడితాడ మరియదాస్ కూడా ఈ విషయం గురించి అదే పత్రికలో ప్రచురించి మార్లపల్లె ఘనతను చాటి చెప్పారు. ఇప్పుడు మూడు దశాబ్దాల తరువాత ఈ విషయాన్ని మళ్ళీ ప్రస్తావించి జనబాహుళ్యంలోకి తీసుకురావడానికి శ్రీనివాసులు కృషి సల్పడం అభినందనీయం.

మీకు తెలుసా 16వ శతాబ్దములోనే రాతిమసీదును కూడా నిర్మించారు.

అసలు విషయంతో సంబంధం లేక పోయినా పుంగనూరు నామవైశిష్ట్యాన్ని ప్రస్తావిస్తూ ఆ పేరు రావడానికి గల రకరకాల కారణాలను ఆయన వెల్లడించారు. ఇది ఎంతో మందికి ఆసక్తికరంగా ఉంటుంది.

## స్ఫూర్తి దాయకం

మొత్తం మీద ఎంతో కుతూహలాన్ని కలిగించే అంశాలతో ఈ పుస్తకాన్ని శ్రీనివాసులు రూపొందించారు. జిజ్ఞాసులకు ఈ పుస్తకం ఆసక్తిదాయకమైన సమాచారాన్ని ఇవ్వడమే కాకుండా, మరెన్నో ప్రశ్నలను సైతం వేస్తుంది. ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకునే దిశగా మరిన్ని పుస్తకాలు వెలువడే అవకాశం ఉంది. అదే జరిగితే మరింతగా చైతన్యం వికసించి పుంగపురి మరిమరీ వెలిగిపోగలదు.

రచయిత మరిన్ని పుస్తకాలను వెలువరించి తాను రాణించి, మరెందరినో రాజిల్ల జేయాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ శుభకామనలను తెలుపుతున్నాను. ఈ పుస్తకం ఎంతో మందికి మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం కాగలదు. శుభం భూయాత్.



డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు
ఎడిటర్
మాబడి, పాఠశాల ప్రచురణలు
విజయవాణి ప్రింటర్స్
చౌడేపల్లె - 517257



## నగ్నసత్యం

శ్రీ సుట్లూరు శ్రీనివాసులు గారు నాకు చిరకాల మిత్రులు. వారు పాత్రికేయులుగా చాలా మందికి సుపరిచితులు. ఎవరికి ఏ సహాయం కావాలన్నా తన పరిధిలో చిరునవ్వుతో సాయం చేయగల వ్యక్తిత్వం కలవారు.

మార్లపల్లె క్రైస్తవత్వాన్ని గురించి ఇంతకు మునుపే పత్రికాముఖంగా తెలియజేశారు. నేడు మరికొంత విషయ వ్యాప్తితో చిరుపొత్తం రూపంలో పాఠక లోకానికి అందించటం చాలాముదావహం.

తెలుగునాట మొట్టమొదట సువార్త ప్రచారం జరగటం మార్లపల్లె నుండి అను నగ్నసత్యాన్ని "ఆంధ్ర శ్రీ సభ చరిత్ర" అను పుస్తకం ద్వారా 'తానుగుండ్ల సలోమోన్' వ్రాశారు. ఆ పుస్తకం 7-3-1973లో అప్పటి ఆర్చి బిషప్ ఆఫ్ హైదరాబాద్ గారైన శ్రీ అరులప్పగారి అనుమతితో ముద్రింపబడినది.

మార్లపల్లెలోనే మొట్టమొదట క్రైస్తవత్వానికి అంకురార్పణం జరిగిన విషయం మద్రాస్ గెజిట్‌లో ప్రచురింపబడిన విషయం, శ్రమదానం విషయంగా మార్లపల్లెకు తమ విద్యార్థులతో వచ్చిన జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ జి. రవీంద్రగారు ఒక సమావేశంలో తెలియజేశారు. వారికి ధన్యవాదాలు.

చారిత్రక "తీపిగుర్తు"గా తేటతెల్లంగా తేనెగుర్తుగా చిరుపొత్తాన్ని అందిస్తున్న శ్రీ సుట్లూరు శ్రీనివాసులుగారిని ఆ కరుణామయుడు తన ఆశీస్సులతో తృప్తిపరుస్తారని ఆశిద్దాం. శ్రీ సుట్లూరు శ్రీనివాసులుగారి ప్రయత్నం సఫలీకృతమై, వారింకా పరిశోధన చేసి, చారిత్రకాంశాలను వెలుగులోకి తీసుకువస్తారని ఆశిస్తూ ఆకాంక్షిస్తున్నాను.

- నయనారి చిన్నప్ప

మార్లపల్లె
18-12-2009

## పుస్తకం గురించి.....

పుస్తక రచయిత సంక్షిప్తంగా పుంగనూరు క్రైస్తవ మతాంశాలను పొందు పరచడం ప్రశంశనీయం. విషయ సేకరణలో రచయిత కృషి అత్యద్భుతం. విషయం ఆద్యంతం ఆసక్తికరం. వయసుడిగిన వయోవృద్ధులు వ్యక్తీకరించలేని నిజాలు వర్తమాన యువతకు అందించడం చిరస్మరణీయం.

పుంగనూరు చారిత్రక విషయాలు సంక్షిప్తంగా, పుస్తక రూపంలోకి తేవడం నిజంగా విద్యార్థులకు ఒక వరం. పట్టణం నడిబొడ్డున ఉన్న సి.యస్.ఐ. హట్టన్ మెమోరియల్ చర్చి నిర్మాణం వెనుకనున్న వాస్తవాలు వెలికి తీసిన రచయిత చతురతకు నిదర్శనం, పుంగనూరు చారిత్రక నిజాలు నిజానికి కళ్ళకు కట్టినట్లుగా ఉన్నాయి.

భాష సామాన్యులకు అర్థమయ్యే స్థాయిలో ఉంది. ధర అందరికీ అందుబాటులో ఉంది.

పుంగనూరు గురించి గాని, పుంగనూరు క్రైస్తవ చరిత్రను గురించి గాని తెలుసుకోవాలనే జిజ్ఞాస, తృష్ణ గలవారు తప్పక చదవాలి, తెలుసుకోవాలి కూడా!

రాయల్ భరత్ భూషన్
సెక్రటరీ
సి.యస్.ఐ. హట్టన్ మెమోరియల్ చర్చి
పుంగనూరు.



## కలకాలం నిలిచి ఉండే "కరుణామయుని"

## తీపిగుర్తు మార్లపల్లె

### (మతం మారినపల్లె)

ఏ పాపము చెయ్యని తనను సిలువ వేస్తున్న సమయంలో కూడ "ఓ పరలోకమందున్న మా తండ్రి వీరు తెలియక చేస్తున్న ఈ పాపాన్ని మన్నించమని ప్రభువును ప్రార్థించిన లోక రక్షకుడు - ఏసుక్రీస్తు. ఆ కరుణామూర్తి సందేశాన్ని క్రైస్తవమత గురువుల ద్వారా విన్న ఒక స్త్రీ మూర్తి 300 సంవత్సరాల పూర్వమే తన బిడ్డలతో సహా క్రైస్తవమత జ్ఞానతీర్థాన్ని పుచ్చుకన్న అపూర్వ సంఘటన మత సామరస్యానికి మారుపేరైన పుంగనూరులో జరగడం మనందరి అదృష్టం, మహాత్‌భాగ్యం.

జ్ఞానతీర్థము స్వీకరించిన శ్రీమతి వెంకటమ్మ (తదుపరి నామం సారమ్మ) ఆమె కుమారుల సమాధులు నేటికి శిథిలావస్థలో కానవస్తున్నాయి. వాటిని పునరుద్ధరించి ఈ తరాల వారికి జ్ఞాపికలుగా చూపించ ఎంతైన అవసరముంది.

'తీపిగుర్తు'గా చిన్న పుస్తక రూపమున రచించి, ముద్రించి జనబాహుళ్యానికి మార్లపల్లి సమగ్ర చరిత్రను తెలియజేస్తున్న నా శిష్యుడు చి॥ సుట్లూరు శ్రీనివాసులు ధన్యుడు.

నిన్ను నీవు ప్రేమించినట్లు నీ పొరుగు వారిని ప్రేమించు.

*LOVE THY NEIGHBOUR AS THYSELF*
*LORD JESUS.*

గండికోట రవీంద్ర
పుంగనూరు.

**విద్వాన్ డాక్టర్ పణతుల రామేశ్వర శర్మ**
ఎం.ఏ., బి.ఇడి., ఎం.ఫిల్., పి.హెచ్.డి.,
ఆంధ్రోపన్యాసకులు
బసవ రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల
పుంగనూరు, చిత్తూరు జిల్లా.

సహృదయులు, సౌమ్యులు శ్రీ సుట్లూరు శ్రీనివాసులు గారు ఉత్తమ విద్యావంతులు, నిగర్వి, నిరాడంబరులు, కలానికున్న ప్రభావాన్ని కవులు, రచయితలు అందరి తరపున తనవంతుగా లోకానికి చాటుతున్న వర్గిష్ణువు.

కొంతమంది చరిత్రను సృష్టించుకుంటూ పోతుంటారు. మరి కొంత మంది చరిత్రను చదువుతూవుంటారు. ఈ రెండూ సులభమేమోకాని, గ్రంథస్థంచేసే చరిత్రకారుని కృషి సంక్లిష్టమైనా చరితార్థమవుతుంది. ఇది నిత్య సత్యం.

ఈ కోవలో పయనించే ఈ రచయిత పుంగనూరు ప్రశస్థిని, సమీపంలోని మార్లపల్లి చర్చిని గూర్చి సప్రమాణంగా సాక్ష్యాధారాలతో వివరించడం శ్లాఘనీయం.

మదనపల్లిలోని జోళపాళెం మంగమ్మగారు (చాలాకాలం పాటు ఢిల్లీ ఆకాశవాణిలో వార్తలు చదివినవారిమె) గూడ ఈ మార్లపల్లి చర్చిని పరిశోధించి ఇది యావద్భారతంలోనే మొట్టమొదటిదని ధ్రువీకరించినట్లు గుర్తు. నేడు మరల ఈ విషయాన్ని తన అద్భుత రచన నైపుణ్యంతో, భావనాబలంతో మిత్రులు శ్రీ సుట్లూరు శ్రీనివాసులు గారు వెలికితీసి ప్రచురిస్తున్నందులకు ఆ క్రీస్తు ప్రభువు కృపా కటాక్షాలు వారిపై ప్రసరించి అభ్యుదయ పరంపరలు చేకూరాలని ఆశిస్తూ అభినందిస్తున్నాను.

ఇట్లు
సుధీవిధేయ
**డా॥ పణతుల రామేశ్వర శర్మ.**



# మంగళ తోరణం

పశ్చాత్తాపానికి మించిన పాపపరిహారం ఉండబోదనే విశ్వవ్యాప్తి సూక్తికి క్రైస్తవమతం ఆటపట్టు. జీవిత పరివర్తనతో దానవత్వం రూపు మాసి మానవత్వం ఉద్భవిస్తుందనేది వేదాల నుండి, మానవాళికందిస్తున్న జ్ఞాన మార్గం.

చిత్తూరు జిల్లాలో చారిత్రక హిందూ దేవాలయాలకు, క్రైస్తవ చర్చిలకు, మసీదులకు పుట్టినిల్లు. పుంగనూరు ప్రాంత జమీందారులు సర్వమత సహనానికి పెట్టింది పేరు. ఆశ్రితులు అడిగిందే తడవుగా దాన ధర్మాలకు వెనుకడుగువేయని దానగుణం, త్యాగశీలత సుగుటూరు జమీందారీ వంశానికి వన్నె తెచ్చింది.

1701 వ సంవత్సరంలో పుంగనూరు బజారువీధిలో మౌదియత్ మతబోధనలకు ఒక గ్రామ మహిళకు జీసస్‌పై హృదయంలో భక్తిస్ఫురించి తనతో పాటు తన కుమారుల్ని కూడా జ్ఞానస్నానాన్ని పొందిన వెంకటమ్మ పుంగనూరు (మార్లపల్లె) క్రైస్తవ వ్యాప్తికి చిరస్మరణీయురాలిగా చరిత్రలో నిలిచిపోయింది. 1701 వ సంవత్సరం నుండి పుంగనూరు ప్రాంతంలోని మార్లపల్లెలో నాందీ ప్రస్తావన జరిగిన క్రైస్తవ మత వ్యాప్తి 1702లో మరో 80 మంది బాప్తిజం స్వీకరించే స్థాయికి ఎదిగింది. 1887 వ సంవత్సరంలో సి.యస్.ఐ. చర్చి పుంగనూరు పట్టణంలో నిర్మాణమై మత ప్రబోధాలతో పాటు విద్యాభివృద్ధికి, మిషనరీ సేవలు ఊపందుకున్నాయి. అంతే కాకుండా 1908 లో పుంగనూరు జమీందారు దానం చేసిన 10 ఎకరాల స్థలంలో వైద్యశాల ప్రారంభమై మిషన్ ఆస్పత్రిగా ప్రసిద్ధి పొందింది.

పుంగనూరు ప్రాంతంలో క్రైస్తవ చర్చిల ఆవిర్భావం, క్రైస్తవ మత వ్యాప్తి, కుగ్రామమైన మార్లపల్లెలో క్రైస్తవానికి నాందీ పలికిన వెంకటమ్మ చారిత్రకాంశాలను సేకరించి, తన దైన శైలిలో వాక్య నిర్మాణం గావించి, "తీపిగుర్తు"తో అందరి హృదయాలలో "తీపిని నింపిన సీనియర్ పాత్రికేయులు సుట్లూరు శ్రీనివాసుల కృషి అభినందనీయం. ఇప్పటి వారికే కాకుండా భావితరాలవారికి కూడా ఈ చిరు పుస్తకం" చారిత్రక తీపిదనాన్ని నింపుతుందని నా విశ్వాసం. రచయిత పరిశోధనలపై మక్కువ గల వ్యక్తి గనుక వీరి కలం నుండి మరెన్నో చారిత్రక, సాంస్కృతిక, సామాజిక రచనలు వీరి కలం బలంతో వెలుగులోకి రావాలని ఆకాంక్షిస్తూ....

దాసరి కృష్ణారెడ్డి. సీనియర్ జర్నలిస్టు, రచయిత;

# పుంగపురి

పుంగనూరు అసలు పేరు పుంగపురి. కాలక్రమేణా పరశురామ క్షేత్రంగా మారింది. ఇప్పటికీ పుంగనూరు పట్టణ నడిబొడ్డున షరాఫ్‌కట్ సందులో పరశురాముని ఆలయం ఉంది. చోళుల కాలంలో 'పులినాడు' గా వ్యవహరించబడిందని లద్దిగం శ్రీనీలకంఠేశ్వరస్వామి దేవాలయం మీద ఉన్న శాసనం బట్టి తెలుస్తోంది.భీకరమైన కీకారణ్యం కావడంతో చిరుతపులులు సంచరించడం చేత ఈ ప్రాంతాన్ని పులినాడుగా వ్యవహరించారని చెబుతారు. పుంగవన్ లేదా పుంగన్ అంటే తమిళంలో మునిశ్రేష్ఠుడని అర్థం. ముని పుంగవుడైన వాల్మీకి ఈ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్నాడని ప్రతీతి. ఆయన పేరుతో ఈ ప్రాంతానికి పుంగనూరుగా పేరొచ్చిందని చెబుతారు.

పుంగనూరు ప్రాంతంలో పుంగవృక్షాలు (కానుగ) ఎక్కువగా ఉండడం వల్ల పుంగనూరు అనే పేరు వచ్చిందని మరికొందరంటారు. నేటికీ దేశంలో మరెక్కడ లేనన్ని కానుగవృక్షాలు పుంగనూరు ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. పుంగం అంటే ఎద్దు. ముందు నుంచి పుంగనూరు ఒక ప్రత్యేకమైన జాతి ఆవులకు ప్రసిద్ధి చెందింది. దీనినే పుంగనూరు జాతి పశువులుగా పిలుస్తారు. కాబట్టి ఈ ఊరికి పుంగనూరు అనే పేరు వచ్చిందంటారు మరి కొందరు. పుంగమ్మ చెరువుకు 'రాజేంద్ర చోళ పేరేరి' అన్న పేరు ఉండేదట. (పేర్-పెద్ద, ఏర్-ఏరు లేదా చెరువు, పేరేర్ = పెద్దచెరువు) పుంగనూరు పట్టణంలోని మాణిక్యరాయస్వామి ఆలయ వెనుక భాగాన ఉన్న శాసనాన్ని బట్టి 'కంగనూరు', 'వలవనారాయణ చతుర్వేది మంగళం' గాను దారుస్సురూర్‌గాను రూపాంతరం చెందిందని పరిశోధకుల అభిప్రాయం. చోళుల కాలంలో పుంగపురిని పాళెగాళ్ళైన ఏకిల దొరలు ఏలారు. ఒక పాళెగానికి ముగ్గురు కుమార్తెలు. పుంగమ్మ, రంగమ్మ, సుబ్బమ్మ. వీరిలో మొదటి కుమార్తె అయిన పుంగమ్మ ఈ ప్రాంతాన్ని ఏలినందువల్ల ఆమె పేరుతో ఈ ఊరికి పుంగమ్మ ఊరు (పుంగనూరు) అని పేరొచ్చిందంటారు. పుంగపురి వివిధ పేర్లతో రూపాంతరం చెంది చివరికి నేడు పుంగనూరుగా స్థిరపడింది.

**మీకు తెలుసా** పుంగనూరు మొట్టమొదటి శాసనసభ్యులు బాదాల కృష్ణమూర్తిరావు.





మార్లపల్లిలో వందేళ్ళ క్రితం నాటి చర్చి

**మీకు తెలుసా** పుంగనూరు నియోజక వర్గ తొలి మంత్రి డాక్టరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

# చారిత్రక మార్లపల్లె

ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 150 కోట్ల మంది క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ సందర్భంగా ఓ చారిత్రక విషయాన్ని మనం గుర్తించాలి. ఈ చారిత్రక సంఘటనకు పుంగనూరు పట్టణానికి కూతవేటు దూరంలోని మార్లపల్లె కావడం విశేషం. తెలుగునాట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా 300 ఏళ్ల కిందట మార్లపల్లెకి చెందిన ఓ మహిళ క్రైస్తవ మతాన్ని స్వీకరించడం మరోవిశేషం. మత సామరస్యానికి ప్రతీకైన పుంగనూరు క్రైస్తవ, హిందు, ముస్లిం మతాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లింది. పుంగనూరు జమిందారు మతసామరస్యానికి తీవ్రంగా కృషి చేశారు.

జమిందారు, బ్రిటీషు పాలకులకు ముందు పుంగనూరు ప్రాంతాన్ని పాండ్యులు, చోళులు, విజయనగరరాజులు, పల్లవులు, నవాబులు పాలించారు. అందుకు తగిన చారిత్రక ఆధారాలున్నాయి. పుంగనూరు, పుదిపట్ల, లద్దిగం, చాడేపల్లె, శ్రీ అగస్తీశ్వర కొండ, బోయకొండ, మూగవాడి, తదితర ప్రాంతాలలో వెలిసిన ఆలయాలపై ఉన్న శాసనాలను బట్టి గత చరిత్ర తెలుస్తోంది.

జమిందారులు తమ హయాంలో మతసామరస్యానికి అధికంగా కృషి చేశారనడం అతిశయోక్తికాదు. పట్టణాలలోని ఆలయాలు, మసీదు, చర్చిల ఏర్పాటు చేసి నేటికీ చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత వ్యాప్తి ఎలా జరిగిందో గత చరిత్ర తెలుసుకోవడం ఎంతైనావసరం.

రాష్ట్ర క్రైస్తవులకు తీపి గుర్తుగా నిలిచిన మార్లపల్లె గురించి తెలుసుకునే ముందు ఓమారి వివిధ పేర్లతో రూపాంతరం చెందిన పుంగనూరు గురించి తెలుసుకుందాం.

మీకు తెలుసా? 1856లో పుంగనూరు జమిందారి సంస్థానం జనాభా **109282**, హిందువులు **105046**, ముస్లింలు **4049**, క్రైస్తవులు **187** మంది ఉన్నారు.

**మీకు తెలుసా** 1949లో జమిందారీ వ్యవస్థ రద్దయింది.



# క్రైస్తవ మత స్వీకరణ

పుంగనూరు మండలం మార్లపల్లెకి చెందిన వెంకటమ్మ రాష్ట్రంలోనే తొలి సారిగా బాప్టిజాన్ని స్వీకరించింది. 1701లో వెంకటమ్మ తన నలుగురి కుమారులతో కలిసి ఒకరోజు పట్టణ నడిబొడ్డున బజారువీధిలో మతబోధనలను విన్నారు. తల్లి కోరిక మేరకు ముగ్గురు కుమారులు క్రైస్తవ మతంలోకి జ్ఞానస్నానము పుచ్చుకున్నారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వెంకటమ్మ తరువాతి కాలంలో తనపేరును సవరమ్మగా మార్చుకున్నట్టు తెలుస్తోంది.

**గిన్నీస్ రికార్డ్ :**

తెలుగు నాట మొట్టమొదటి క్రైస్తవ మతాన్ని స్వీకరించిన పల్లెగా మార్లపల్లె గిన్నీస్‌బుక్‌లో కూడా నమోదైంది. 1976లో మార్లపల్లెకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నయనారి చిన్నప్ప 'భారతమిత్రం'లో సువర్త ప్రబోధ శీర్షికన తెలుగునాట క్రైస్తవ మతవ్యాప్తిపై పరిశోధనాత్మక వ్యాసం రాశారు. 1976 ఏప్రిల్ 25న 'భారతమిత్రం' పత్రికలో సువార్త ప్రబోధలో 'తెలుగునాటి క్రీస్తు ద్రాక్షతోట' శీర్షికన పామిడితాడ మరియదాస్ రాసిన వ్యాసాన్ని చదివిన స్ఫూర్తితో చిన్నప్ప పరిశోధించి దీనిని వెలుగులోకి తెచ్చారు.

పుంగనూరు జమీందార్ల దగ్గరున్న జమిందారీ వివరాలను తెలియజేసే పాత రికార్డులో పట్టణానికి ఒకటిన్నరమైలు దూరంలో ఒక పెద్ద రోమన్ క్యాథలిక్ గుడి పాడుపడి ఉన్నదని పేర్కొన్నారు. 'దేర్ ఈజ్ యాన్ ఓల్డ్ రోమన్ క్యాథలిక్ చాపెల్-బేరింగ్ డేట్. 1780 ఎట్ మార్లపల్లె నని ప్రముఖ చరిత్ర కారుడు టి.ఎన్.శేషన్ రాసిన తన ఆంగ్ల రచనలో పేర్కొన్నారు.

**మూడు శతాబ్దాల కిందటనే......**

రాష్ట్రంలో మూడువందల సంవత్సరాల కిందట క్రైస్తవ మత వ్యాప్తి పుంగనూరు నుంచి ప్రారంభమైంది. 1624లో జింజి పరిపాలకుడైన రామరాజు పుదుచ్చేరిని ఫ్రెంచ్ వ్యాపారులకిచ్చాడు. ఫ్రాన్స్‌రాజైన 14వ లూయిస్ భారత దేశంలో క్రైస్తవ

**మీకు తెలుసా** 1644లో పుంగనూరు స్మందపుష్కరిణిని నిర్మించారు.

మతానికి ప్రాచుర్యం ఇవ్వాలని అభిలషించాడు. ఇందుకోసం ఆరుగురు జేసుసభ గురువులను పుదుచ్చేరికి పంపారు. **1632** నుంచి **1674** వరకు పుదుచ్చేరిలో నిలబడగలిగిన కంపూచిన్ గురువులతో జేసుసభ గురువులు కలిసిమెలిసి ఉన్నారు. తరువాత జేసుసభ ప్రధాన గురువైన జేసుయిట్ దేశంలో కర్ణాటక, జింజి, గోల్కొండ రాజ్యాలలో జేసుయిట్ మిషన్‌లు స్థాపించే ప్రయత్నం మొదలు పెట్టారు. ఇందులో భాగంగా జేసుయిట్ సుపీరియల్ జెనరల్ 'తచార్డ్' 1701లో తనతో పాటు ఆరుగురు గురువులను వెంటపెట్టుకొని పాండిచ్చేరి నుంచి ప్రయాణమయ్యారు. వీరు పల్లి కొండ, గుడియట్టం (గుడియాత్తం), ఏడు దుర్గాలు, పెద్దనాయక దుర్గంల మీదుగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన నాటి కోలోహలం (నేటి కోలారు) చేరుకున్నారు. కోలారులో తచార్డ్, మౌదియిత్‌లు మత విషయాలపై మాట్లాడడం మొదలు పెట్టక మునుపే అక్కడి వారు మౌదియత్ (జేసుయిట్ గురువు) ను హేళన చేయడంతో వెనుతిరిగారు. తరువాత రాష్ట్ర సరిహద్దులో గల రామసముద్రం మీదుగా 1701 అక్టోబరులో పుంగనూరు చేరుకున్నారు. గోల్కొండ నవాబుల పాలనా కాలంలో ఏడాదికి పదివేల పగోడాలను కప్పం రూపేణా చెల్లించి పుంగనూరును పాలేగార్ వీరచిక్కరాయలు పరిపాలించేవారు.

ఈయన పరిపాలనా రీతికి మెచ్చి గోల్కొండ నవాబు వీరచిక్కరాయలకు యశోవంతబహద్దూర్ అనే బిరుదు నిచ్చి విలువైన కిరీటాన్ని, బలమైన ఏనుగును కానుకగా ఇచ్చారు. అంతటి పేరు ప్రఖ్యాతలు గాంచిన మంచి పరిపాలనాదక్షుడి గురించి తెలుసుకుని పుంగనూరు చేరుకున్న మౌదియిత్ వీరచిక్కరాయలు దర్శనం కోసం ప్రయత్నించారు. అంతసులువుగా దర్శనం లభించక పోయినా అతని అనుమతితో క్రైస్తవ మతం గురించి వివరించడం ప్రారంభించారు.

**బజారు వీధిలో తొలిక్రైస్తవ ప్రచారసభ :**

పుంగనూరు పట్టణంలో ప్రధానమైన బజారువీధిలో మౌదియిత్ నిలబడి మతబోధనలపై ప్రసంగిస్తుండగా మార్లపల్లెకు చెందిన వెంకటమ్మ తన నలుగురి కుమారులు మాత్రమే విన్నారు. మౌదియిత్ మతబోధనలకు ఆకర్షితురాలైన వెంకటమ్మ తన కుమారులతో క్రైస్తవ మతంలోకి జ్ఞాన స్నానం స్వీకరించింది.



వెనుకబడిన వెలమకులానికి చెందిన వెంకటమ్మ భర్తను కోల్పోయిన నేపథ్యంలో మౌదియిత్ మతబోధనలు ఆమెకు మానసిక స్థయిర్యాన్ని కలిగించాయని తెలుస్తోంది. ఆమె పెద్దకుమారుడిని ఉపదేశకుడిగా తీసుకున్నారు. ఈ విధంగా రాష్ట్రంలో 1701లో తొలిసారిగా పుంగనూరు నుంచి క్రైస్తవ వ్యాప్తి ప్రారంభమైంది. ఆమె అప్పట్లోనే పుంగనూరు పాలకుల సహాయంతో మార్లపల్లెలో ఒక చిన్న ప్రార్థనా మందిరాన్ని నిర్మించింది. ప్రస్తుతం ఈ మందిరం శిథిలావస్థకు చేరుకుని పాడైపోగా **1935** సంవత్సరంలో నిర్మించిన మరోచర్చి కూడా ఈ చర్చిలో రెండువందల సంవత్సరాల నాటి మేరీమాత కొయ్యవిగ్రహం ఉంది. చరిత్రకు సాక్ష్యంగా ఉంది. ఇప్పుడు ఆ విగ్రహం పూర్తిగా శిథిలమైపోయింది. ఇప్పటికీ సవరమ్మ, ఆమె కుమారుల సమాధులు మార్లపల్లె గ్రామం వద్ద ఉన్నాయి. గ్రామంలో ఇప్పటికీ ప్రతిఏటా క్రిస్మస్‌కు ముందు మూడురోజుల పాటు కానుకమాత తిరునాళ్లను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తారు. ఆ తిరునాళ్ళను ప్రక్క రాష్ట్రాల నుండి కోకొల్లలుగా ప్రజలు వస్తారు. జాతి, మత, కుల వివక్షత లేకుండా ప్రజలు పాల్గొని మొక్కుతారు. **1702**లో దెలాపొంటేన్ అనే మరో గురువు పుంగనూరు చేరుకుని దాదాపు **80** మందికి జ్ఞానస్నానమిచ్చారు. ఈ విధంగా పుంగనూరులో ఊపిరి పోసుకున్న క్రైస్తవం తరువాత కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్ళాపురానికి తరువాత పుంగనూరు నుంచి అనంతపురం జిల్లా ముదిగుబ్బకు, తరువాత ఆలమూరు, ధర్మవరం వద్ద ఉన్న మార్పపల్లెకు వ్యాపించింది. ఆ ప్రాంతాల పాలకులు, రెడ్లు క్రైస్తవ మతాన్ని ఆదరించారు. తరువాత అనంతపురం జిల్లా నుంచి కడప ప్రాంతాల మీదుగా మతవ్యాప్తి జరిగినట్లు క్రైస్తవ మత గ్రంథాలు చెబుతున్నాయి. ఓలేరు, బకాపురం, అరికట్ల, ఫిరంగిపురం, నందియల్లమ్మవరం, మద్దేరు, పుంగనూరులలో క్రైస్తవం వెల్లి విరిసిందని తెలుస్తోంది. 19వ శతాబ్దం ప్రథమార్థంలోనే నెల్లూరు, కర్నూలు, మద్రాసు, విశాఖపట్నంలలో క్రైస్తవం వ్యాప్తి చెందిందని చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది.

పుంగనూరు మండలం, మార్లపల్లెలో **1780**లో రోమన్ క్యాథలిక్ చర్చిని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

**1887లో మరో చరిత్రకు నాంది :**

పుంగనూరు పట్టణంలో సి.ఎస్.ఐ. చర్చి ఏర్పాటుకు 1887లోనే నాంది పలికింది. మదనపల్లె నుంచి వేలూరు వెళుతున్న స్కడ్డర్‌ని మార్గమధ్యలో ఉన్న పుంగనూరు సందర్శించాల్సిందిగా అప్పటి జమిందారు రాజా సుగుటూరు ఇమ్మడి శంకర్‌రాయల్ యశోవంత బహద్దూర్ ఆహ్వానించారు. ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు. దీంతో కుమారి ఎం.కె.స్కడ్డర్ 1889లో శివాలయం దగ్గర ఉన్నతవిద్యా పాఠశాలను ప్రారంభించారు. అంతకు మునుపు స్కడ్డర్ 1860లో మిషనరీస్ సర్వీసును ప్రారంభించారు. 1863లో మదనపల్లెలో సేవలకు ప్రారంభానికి నాంది పలికారు.


1889 నుంచి పుంగనూరులో మిషన్ యొక్క కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 1907లో అప్పటి జమిందారు రాజా సుగుటూరు ఇమ్మడి వీరబసవ చిక్కరాయల్ యశోవంత బహద్దూర్ 10ఎకరముల స్థలంలో మిషన్ ఆసుపత్రి ప్రారంభించేందుకు అనుమతిచ్చారు. అప్పటి వరకు ఆస్థలం జమిందారుకు వేసవి విడిదిగా ఉండేది. రెవ హెచ్.జె.స్కడ్డర్ 1908లో బంగ్లాను నిర్మించి సేవలను ప్రారంభించారు. అదే సంవత్సరం డాక్టర్ ఐడా స్కడ్డర్ ఓ చిన్న వైద్యశాలను ప్రారంభించి ఏడాదికి నాలుగుసార్లు సందర్శించేవారు. 1909లో డాడ్ శానిటోరియంను పుంగనూరు బంగ్లాలో ప్రారంభించారు. అప్పుడే బంగ్లాకు ఆనుకుని ఉన్న స్థలాన్ని రూ.400లకు కొన్నట్లు క్రైస్తవ ఆధారాలు చెబుతున్నాయి. 1910లో ఎడెన్‌బరో 'కాన్ఫిడెన్స్ ఆఫ్ ఫెయిత్ అండ్ ఆర్డర్ ఆఫ్ 1910' నన్న సేవలను ప్రారంభించారు. 1927లో డాక్టర్ హన్నరూత్ కోట్లింగ్, డాక్టర్ మార్గరేట్ గిబ్బన్స్, డాక్టర్ కోట్లింగ్స్ వీరు ముగ్గురూ పట్టణ ప్రజలకు విశేషమైన సేవలందించారు. వైద్యశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేశారు. ఆసుపత్రికి భవన వసతి కూడా కల్పించారు.



**1930లో సి.ఎస్.ఐ.చర్చికి పునాది :**

1930లో రెవ స్కడ్డర్, ఆయన సతీమణి చర్చి నిర్మాణానికి పూనుకొని 1932లో పూర్తిచేశారు. డాక్టర్ మాన్షియస్ హట్టన్ దొర జ్ఞాపకార్థంగా సెకండ్ రిఫార్మ్‌డ్‌చర్చి న్యూబ్రౌన్స్‌విక్ వారు 3500 డాలర్లను విరాళంగా పంపారు. అందుకే ఈ ఆలయమునకు హట్టన్ మెమోరియల్ చర్చిగా నామకరణం జరిగింది. ఈ ఆలయం నందు హట్టన్ గారి చిత్రపటం, పాతచర్చిఫొటో, జార్జివిక్ చిత్రపటం కూడా ఉంది. ఈ చర్చిని 1932 అక్టోబరు 25న ప్రారంభించారు. మద్రాసు చర్చి కౌన్సిల్ ఆఫ్ సౌత్ ఇండియా యునైటెడ్ చర్చి వారిచే పుంగనూరులో నూతన చర్చిని ప్రారంభించారు. ఈ ఆలయానికి హట్టన్ గారి సతీమణి చర్చి ఆఫ్ సౌత్ ఇండియాకు కానుకగా 3000 డాలర్లు పంపారు. 1946లో రెవ హెరోల్డ్ వాండిబర్గ్, ఆయన సతీమణి పుంగనూరును సందర్శించారు. వారి రెండవ కుమారుడు ఎరిక్ పుంగనూరు నందే జన్మించడం విశేషం. 1955 పుంగనూరు సి.ఎస్.ఐ చర్చి రాయలసీమ డయాసిస్ ఆధీనంలోకి వచ్చింది. 2007 అక్టోబరు 25 నాటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకుంది.

**మీకు తెలుసా** పుంగనూరు సముద్రమట్టానికి 2387 అడుగుల ఎత్తులో ఉంది.





# లోకానికి వెలుగునింపిన మాతృమూర్తి కరుణామయి

కరుణించు మేరి మాతా... శరణీంక మేరీమాతా అని అంటూ లోకానికి శాంతి సందేశం అందించిన ఏసుకు తల్లి అయినందుకు మేరీమాతను భక్తి పరవశంతో కొలుస్తారు. ఎలాంటి కష్టాలు ఉన్నా మేరీమాత ఆ కష్టాలన్నీ తీర్చి, కన్నీళ్లు తుడుస్తుందనే నమ్మకం. అందుకే ప్రతిసంవత్సరం డిసెంబర్ ఇరవై ఐదవ తేదీన ఏసు పుట్టాన రోజు సందర్భంగా జగమంతా పండుగను జరుపుకుంటారు.

ఏసు ప్రభువుతోపాటు మేరీమాత కూడా పూజలందుకుంటోంది. ఏసు ప్రభువుకు తల్లి కావడం వలనే ఆ దేవుడితో సమానంగా మదర్‌మేరీని కొలుస్తారు. మేరీ ఎంతో సహృదయురాలు. ఓర్పు, సహనం, ఆమెకు ఎక్కువ. ఎటువంటి కష్టాలైనా ఓర్పుతో జయించగల ధైర్యం ఆమెకుంది. అందుకే కన్య అయిన మేరీని ఎంచుకుని దేవుడు ఆమె కడుపులో జీసస్‌ను ఉంచాడు.

ప్రజలంతా హింసకు దూరంగా ఉండాలి. శాంతితో దేన్నయినా పరిష్కరించుకోవాలి. ఒకే కుటుంబంలో ఉన్న అన్నదమ్ములవలే అందరూ కలసి ఉండాలి. అని చెప్పిన ఏసుక్రీస్తును తీర్చిదిద్దింది మేరీమాత. మేరీ ఏసుకు తల్లి అయిన మరుక్షణమే అందరికీ మాతృమూర్తి అయింది. సృష్టిలో ఎవరికీరాని అదృష్టం ఆమెకే దక్కింది. ఆ దేశ రాజైన హేరోదు ప్రజలను చిత్రహింసలకు గురిచేసేవాడు. ఆ దేశమంతా హింసతో పూర్తిగా నిండి ఉండేది. నిత్యం వేదన రోదనలతో ప్రజలు జీవించేవారు. అదే సమయంలో ఓ దేవదూత మేరీ దగ్గరకు వచ్చి నీవెంట దేవుడున్నాడు. ఆయనకు నీవు అనుకూలంగా ఓ మంచి పని చేయవలసి ఉంది. అని చెప్పేసరికి కన్య అయిన మేరీ ఆశ్చర్యపోతుంది. అప్పటికే మేరీకి యోసేబుతో పెళ్ళి నిశ్చయం అయింది. మరలా దేవధూత మేరీ దగ్గరకు వచ్చి నీవేమీ భయపడకు. దేశంలో శాంతి నెలకొల్పేందుకు దేవుడయినా యెహోవా మరో దేవుడిని ఈ ప్రపంచంలోకి పంపుతున్నాడు. అందుకు నీవు గర్భం ధరించి, ఆ బాబును కనవలసి ఉంటుంది.

పుట్టిన జీసస్ అని పేరు పెట్టాలి అని చెప్పింది. అప్పుడు మరియు నేను కన్యను. అదెలా సాధ్యం అవుతుంది అని ఆశ్చర్యంతో అడిగేసరికి దూత నీ మీద పరిశుద్ధాత్మ నీడలా కమ్ముకుంటుంది. ఆ తరువాత నీవు గర్భవతివి అవుతావు అని చెప్పింది. ప్రజలకోసం పరితపిస్తున్న యెహోవాని చూసి మరియు అప్పటి నుండి పూజించడం మొదలు పెట్టింది. అపారమైన నమ్మకం పెంచుకొని యెహోవాకు భక్తురాలయింది. కన్యగా ఉన్న మేరీ గర్భవతి కావడంతో యోసుబుతోపాటు ఊరంతా వ్యతిరేకించారు. కానీ మేరీ ఎలాంటి ఇబ్బందులకు కుంగిపోలేదు.

ఓ రోజు దేవదూత ఏసేబు దగ్గరకొచ్చి జరిగినదంతా చెప్పడంతో నమ్మి అప్పటి నుండీ మేరీకి తోడుగా ఉన్నాడు. గర్భం దాల్చినప్పటి నుంచి మరియు ఎన్నో కష్టాలను చవి చూసింది. చివరకు కాన్పు సమయంలో ఎవరూ సహాయం చేయడానికి ముందుకు రాలేదు. పురుడు పోసుకోవడానికి స్థలం లేకపోయినా ఎవరూ పంచన కూడా జాగా ఇవ్వడానికి ఇష్టపడలేదు. అలాగే నొప్పులతో బాధపడుతూ చివరకు పశువుల పాకలో ఏసుకి జన్మనిచ్చింది. ఏసు రాకతో లోకం వెలుగును కమ్ముకుంది. జీసస్ పుట్టిన తరువాత యేరోదు మహారాజుకి దేవుడు ఓ ఇంట జన్మించాడు. అతనివల్ల నీకు ప్రాణగండం ఉంది అని ఓ శృతి వినబడేసరికి రాజు కంగారు పడిపోయాడు. కానీ ఎక్కడ జన్మించాడో తెలియక ఆ సామ్రాజ్యంలో ఉన్న రెండు సంవత్సరాల లోపు పిల్లలందరినీ చంపడం మొదలు పెట్టాడు. ఇందుకు గమనించిన మరియు యోసేబు జీసస్‌ను తీసుకొని ఇగుప్తు దేశానికి వెళ్ళిపోతారు. ఇలా ఎన్నో కష్టాలతో అవయవాలతో ప్రభువుకు జన్మనిచ్చిన మరియను కూడా పూజిస్తారు. ఆ మాతృమూర్తి చేసిన త్యాగం ఎప్పటికీ అందరి హృదయాల్లో నిలిచి ఉంటుంది.

స్త్రీతత్వం పరిపూర్ణం అయ్యేది మాతృత్వంతోనే అనుకుంటే ఆమె మాతృత్వం ప్రపంచానికే వెలుగు నింపింది. దేవుడి బిడ్డకు జన్మనిచ్చే అపూర్వమైన అవకాశాన్ని దక్కించుకున్న కరుణామయురాలు మేరీమాత.





# యేసు మహానుభావుడు


యేసు తన జీవిత కాలమంతటిలో ఏ తప్పు చేయలేదు. ఆయనెప్పుడూ అబద్ధమాడలేదు. ఏనాడూ దొంగిలించలేదు. ఎవ్వరినీ ద్వేషించలేదు. అతని జీవితం ఏమచ్చా, మాలిన్యము లేకుండా ఎంతో స్వచ్ఛమైనది. మనందరికంటే అతను భిన్నంగా జీవించాడు. మనం మన పొరుగువారిని తరుచుగా ద్వేషిస్తుంటాం. కానీ యేసు ఎల్లప్పుడూ ఇతరుల పట్ల నిండైన ప్రేమను కనపరచాడు. మనమైతే అబద్ధాలాడి ఎంతోమందిని మోసగించాము. కానీ యేసు ఎల్లవేళలా సత్యాన్నే పలికాడు. మనలో ఈర్ష్య మరియు స్వార్థాలున్నాయి. అయితే యేసులో ఇతరులకు సహాయపడాలనే తత్వం, జాలి, దయలు ఉన్నాయి.

మన హృదయం చెడిపోయి అపరిశుద్ధమైనది. అదే యేసు హృదయం మాత్రం ఎల్లవేళలా పవిత్రమైనది. యేసు మంచివాడు. దయానుగుణం గలవాడు. ఏ లోపం లేనివాడు. ఆయన ఏ తప్పు చేయనప్పటికీ ఎంతో భయంకరమైన తప్పులు చేసిన వారినైనా ప్రేమించాడు. ఆయన పాపుల స్నేహితునిగా పేరు పొందాడు. తాను పాపులను పరిశుద్ధులుగా మార్చడానికే ఈ లోకానికి వచ్చాడు. అతని స్నేహితుల్లో కొందరు ఒకప్పుడు ఎంతో చెడ్డవారిగా జీవించినవారే. అందులో కొందరు దొంగలు మరికొందరు అబద్ధాలాడేవారు. అలాంటివారు తమ పాపపు జీవితాలను విడిచిపెట్టి యేసు వద్దకు రాగానే ఆయన వారిని క్షమించి అప్పటి నుండి కొత్త జీవితాలను ఆరంభించేందుకు వారికి సహాయపడ్డాడు.

అక్రమంగా జీవిస్తున్న ఓ స్త్రీని కొందరు యేసు వద్దకు తీసుకు వచ్చారు. ఆమె చేసిన పాపాన్ని బట్టి ఆమెకు మరణశిక్ష విధించాలంటూ వారంతా యేసుతో చెప్పారు. అయితే అక్కడున్న ప్రతి ఒక్కరూ హృదయంలో ఆమెలానే పాపాన్ని కలిగి ఉన్నారని యేసుకు తెలుసు. అందుకే మీలో పాపం చేయని వారు ఆమెను శిక్షించండి అన్నాడు. కాని ఏ ఒక్కరూ శిక్షించలేకపోయారు. కారణం ప్రతి ఒక్కరూ పాపం చేసినవారే. యేసు కూడా ఆమెను క్షమించి, నేనూ శిక్షించను నీవు వెళ్ళి ఇక ఎన్నటికీ పాపం చేయకు అంటూ చెప్పి ఆమెను పంపివేశాడు. యేసు నీతిమంతులను కాదు, పాపులను రక్షించడానికే ఈ లోకానికి వచ్చాడు. పాపాన్ని ఒప్పుకుంటే ఆయన క్షమించి పవిత్రునిగా చేస్తాడు అనేది నగ్నసత్యం.

**మీకు తెలుసా** పుంగనూరు సమితి ప్రారంభం నుంచి రద్దయ్యేంత వరకు అధ్యక్షుడుగా కొనసాగింది పెద్దివారి ఓబులిరెడ్డి.





# దైవసుతుని దివ్యచరితం

ఏసుక్రీస్తు సార్థక నామధేయుడు. ఏసు అంటే రక్షకుడు అని అర్థం. క్రీస్తు అంటే అభిషిక్తుడని అర్థం. మానవత్వం మరచి పాపపంకిలంలో మునిగి పోతున్న మానవాళి పాలిట అతడు రక్షకుడు ! క్షమ, ప్రేమనిండిన విశ్వ శ్రేయోరాజ్యంలో అతడు అభిషిక్తుడు. ఏసుక్రీస్తుని చారిత్రక వ్యక్తిగకన్న, దైవ కుమారునిగానే ఎంతో మంది భావిస్తున్నారు. పాలస్తీనాలోని నజేరత్తుకి చెందిన ఈ రక్షకుడు క్రీ.పూ. 4వ సంవత్సరంలో అవతరించి క్రీ.శ. 30లో తనువు చాలించినట్లు ఇటీవల పరిశోధనలవల్ల తెలుస్తోంది. అయినప్పటికీ ఇతని జీవిత విశేషాలకి సంబంధించిన వివరాలు నేటికీ వివాదాస్పదంగానే ఉన్నాయి.

**క్రీస్తుదేవుడు:**

క్రీస్తు అనాది నుండి దేవుడు. అతడు కేవలం మనిషిగా అవతరించాడని మాత్రమే క్రైస్తవుల పరిపూర్ణవిశ్వాసం. పరమపవిత్రంగా భావించే బైబిల్ గ్రంథము, అపోస్తలుల సువార్తలు ఈ విశ్వాసానికి మూలధారాలు. జనులను పాపమార్గం నుంచి తప్పించి వారిని ఉద్ధరించేందుకై దేవుడు (డేవిడ్) తన పుత్రుని మెస్సయా గా అంటే లోకరక్షకునిగా పంపించాడని యూదుల నమ్మకం. మాథ్యూ2, ల్యూక్2 మొదలైనవారు ఇలాగే రాసారు కూడా! క్రీస్తు మానవుడిగా దైవానుగ్రహానికి నోచుకున్న మేరీకన్యకు బెత్లెహేమ్‌లో జన్మించాడని కథనం. ఇతని పెంపుడుతండ్రి జోసఫ్ వడ్రంగి పనిచేస్తూ కాలం గడిపేవాడు.

క్రీస్తు పశువులశాలలో పుట్టినప్పుడు ఆకాశంలో గొప్పతార వెలసిందని, ఆ సమయంలోనే ముగ్గురుయోగులు బాలక్రీస్తుని చేరి, చూచి తరించారని, రక్షకుడు పుట్టాడని ఎలుగెత్తి చాటారని ఒక కథ వుంది. ఏసు బాల్యమంతా నజేరత్తులోనే గడిచినట్లు చరిత్రకారుల అభిప్రాయం. వడ్రంగి పనులు చేస్తూ ఎక్కువకాలం అక్కడే ఉండేవాడని, సిలువ వేయబడడానికి మూడుసంవత్సరాల ముందునుంచి మాత్రమే దైవసందేశాన్ని ఏసుక్రీస్తు వినిపించేవాడని ఎక్కువ మంది నమ్ముతారు. ఇతని తండ్రి చిన్నతనంలోనే గతించినట్లు తెలుస్తోంది. ఇకపోతే ఇతని శిష్యులలో ఏసుక్రీస్తు పుట్టినదినం ప్రపంచానికంతటికీ పర్వదినం. ఈ క్రిస్మస్ రోజున క్రిస్మస్



చెట్టు వెలుస్తుంది. జీవజాతి అంతా పచ్చగా ఉండాలని దీని సారాంశం. క్రిస్మస్ తార వెలుస్తుంది. ప్రతి మనిషి తార లాగ వెలిగి చీకట్లను పారద్రోలాలని దాని అర్థం. క్రిస్మస్ తాత వస్తాడు. మనం కూడా ఆ తాతలాగ దాతృగుణాన్ని అలవరచుకొని పదిమందికీ తోడ్పడాలని దీని సంకేతం గాలి నిండిన బూరవంటిది జీవితమని తెలపడానికే ఆ రోజు బెలూన్లు ఎగరవేస్తారు. దీపాలను అలంకరించ డమంటే వెలుగులను నింపు కోవడం, చైతన్యం నింపడం అని గ్రహించాలి. అందరూ కలసి మెలసి ఆనందంగా ఉంటేనే ప్రభువు సంతోషిస్తాడు. క్రిస్మస్ ఉపదేశం ఇదే. క్రీస్తు ధ్యేయం కూడా ఇంతే. అందరూ సమానమే. భగవంతుడు ఒక్కడే. ఇదే క్రైస్తవ మత ప్రభోధం.

**బోధనలు:**

ఏసుక్రీస్తు బోధించిన అంశాలలో ముఖ్యమైనవి రెండు. మొదటిది భగవంతుని గొప్ప తనము. రెండవది భగవంతుని ప్రేమామృత తత్త్వము. భగవంతుని చేరుటే మోక్షం. ఆయనపై నమ్మకముంచుటే కర్తవ్యం!

పాపాత్ములు సైతం పశ్చాత్తాపపడినట్లయితే భగవంతుడు క్షమించి తీరుతాడని క్రీస్తు సువార్త. మానవత్వమే పరమాత్మ తత్త్వమని ఏసుక్రీస్తు బోధించిన అంశంతో ఏకీభవించని వారెవరూ ఉండరు. క్రైస్తవమతంలో దేవుడు, దేవుని కుమారుడు, పరిశుద్ధాత్మ ఈ మూడే సర్వోత్కృష్టమైనవి. పరమాత్మ, ప్రకృతి, ప్రత్యగాత్మ అని వైదికమతం బోధించిన తీరుకూడా ఇంతేకదా!

ఏసుక్రీస్తు అభిమతం అందరూ గౌరవించ దగ్గది. అతని బోధనలు ప్రపంచ ప్రజల శ్రేయస్సును కోరేవి. వాటిని పాటించడం, తోటివారికి తోడు పడడం ఎవరైనా చేయవలసిందే! ఏసుక్రీస్తు ఎవరికైనా ఎల్లవేళలా మార్గదర్శకుడే! అందుకే ఏసుక్రీస్తు దైవసుతుడు అయ్యాడు. స్తుతులను అందుకొంటున్నాడు. ఇంతటి కరుణామయుడు చరిత్రలో మరొకరు కానరారు. ఇతని ద్వారానే ఎవరైనా సరే దేవుని చేరగలుగుతారు. ఎందుకంటే ఇతడే సత్యము. ఇతడే జీవము, ఇతడే మార్గము కూడా.

ఎక్కువ మందికి అక్షరజ్ఞానం కూడాలేదు, వీరినే "అపోస్తలులు" అని పిలుస్తారు. అంటే "పంపబడినవారు" అని అర్థం.

**మహిమలు:**

ఏసుక్రీస్తు ఎన్నో మహిమలు చూపి తాను లోకరక్షకుడు అని నిరూపించు కొన్నప్పటికీ మానవమాత్రుడననే ఎక్కువగా చెప్పుకొనే వాడట! కరుణ, వాత్సల్యం, దయ, సానుభూతి, క్షమ - అన్నీ కలబోస్తే ఏసుక్రీస్తు రూపొందుతాడని ఎంతోమంది అనుకోవడంలో అతిశయోక్తి లేదు. ఇతడు వ్యాధిగ్రస్తులైన వారిని ఆరోగ్య వంతులుగా చేసాడు. ఆకలితో అలమటించిన వారికి అన్నదానం చేసాడు. అమాయకులకు విజ్ఞానాన్ని అందించాడు. పాపాత్ములను సయితం క్షమించాడు. మోక్షమార్గాన్ని నిర్దేశించాడు. అతని నిరాడంబరత, సేవాతత్పరత, దీక్షాదక్షత, నిష్పక్షత ఎందరినో కదిలించివేసాయి. అయితే మతగురువులు మాత్రం క్రీస్తుని వ్యతిరేకించారు. యూదుమత ధర్మాలని క్రీస్తు పాటించటంలేదని వారికి ఆగ్రహం కలిగింది. క్రీస్తు శిష్యులలో ఒకడైన యూదా ఇస్కారియోతు అనే అతను ముప్పై వెండినాణాలను లంచంగా తీసుకొని ద్రోహం చేయడంతో క్రీస్తు పట్టుబడినాడు. యూదులకు రాజునని క్రీస్తు చెప్పుకొంటున్నాడనే నేరం అతడిపై మోపబడింది. రోమనులు సర్వసాధారణంగా ఉపయోగించే శిక్షను క్రీస్తుకి విధించారు. ఫలితంగా క్రీస్తు రక్తంతో సిలువ పునీతమైపోయింది. జెరూసలేమ్‌లో క్రీస్తు సిలువ వేయబడిన రోజే గుడ్‌ఫ్రైడే! నిజానికి క్రీస్తు మరణించలేదు. మూడవరోజున విశ్వాస పాత్రులైన శిష్యులకు కనిపించాడు. ఆ దినమే ఈస్టర్. శిష్యులకు ఆదేశించాడు. పరిశుద్ధాత్మ అపోస్తలులని ఆవహించి వారిని విజ్ఞానవంతులని చేసింది. ఈ ఉత్సవ సందర్భాన్నే "పెంటె కోస్ట్" అని పిలుస్తారు.

ఏసుక్రీస్తు మహిమపేతుడు, మహిమాన్వితుడు. మరణాన్ని జయించిన వాడు. పునరుత్థానం చెందిన దైవకుమారుడు. ఒక్క మాటలో చెప్పాలంటే సాక్షాత్తూ దేవుడు. కొన్ని రొట్టె ముక్కలతో, కొన్ని చేపలతో వందల మంది కడుపు నింపడం, సముద్రం మీద సునాయాసంగా నడుచుకొంటూ రావడం, భవిష్యత్తును ముందే చెప్పడం, రక్తంతో పాపాలను కడగడం ఏసుప్రభువుకు అతి సామాన్యమైన విషయాలు. మన వంటివారి కవి అద్భుతమైన మహిమలు.

ఏసుక్రీస్తు పుట్టినదినం ప్రపంచానికంతటికీ పర్వదినం. ఈ క్రిస్‌మస్ రోజున క్రిస్మస్ చెట్టు వెలుస్తుంది. జీవజాతి అంతా పచ్చగా ఉండాలని దీని సారాంశం.



క్రిస్మస్ తార వెలుస్తుంది. ప్రతి మనిషి తార లాగ వెలిగి చీకట్లను పారద్రోలాలని దాని అర్థం. క్రిస్మస్ తాత వస్తాడు. మనం కూడా ఆ తాతలాగ దాతృగుణాన్ని అలవరచుకొని పదిమందికీ తోడ్పడాలని దీని సంకేతం గాలి నిండిన బూరవంటిది జీవితమని తెలపడానికే ఆ రోజు బెలూన్లు ఎగరవేస్తారు. దీపాలను అలంకరించ డమంటే వెలుగులను నింపు కోవడం, చైతన్యం నింపడం అని గ్రహించాలి. అందరూ కలసి మెలసి ఆనందంగా ఉంటేనే ప్రభువు సంతోషిస్తాడు. క్రిస్‌మస్ ఉపదేశం ఇదే. క్రీస్తు ధ్యేయం కూడా ఇంతే. అందరూ సమానమే. భగవంతుడు ఒక్కడే. ఇదే క్రై స్తవ మత ప్రభోధం.

**బోధనలు:**

ఏసుక్రీస్తు బోధించిన అంశాలలో ముఖ్యమైనవి రెండు. మొదటిది భగవంతుని గొప్ప తనము. రెండవది భగవంతుని ప్రేమామృత తత్త్వము. భగవంతుని చేరుటే మోక్షం. ఆయనపై నమ్మకముంచుటే కర్తవ్యం!

పాపాత్ములు సైతం పశ్చాత్తాపపడినట్లయితే భగవంతుడు క్షమించి తీరుతాడని క్రీస్తు సువార్త. మానవత్వమే పరమాత్మ తత్త్వమని ఏసుక్రీస్తు బోధించిన అంశంతో ఏకీభవించని వారెవరూ ఉండరు. క్రైస్తవమతంలో దేవుడు, దేవుని కుమారుడు, పరిశుద్ధాత్మ ఈ మూడే సర్వోత్కృష్టమైనవి. పరమాత్మ, ప్రకృతి, ప్రత్యగాత్మ అని వైదికమతం బోధించిన తీరుకూడా ఇంతేకదా!

ఏసుక్రీస్తు అభిమతం అందరూ గౌరవించ దగ్గది. అతని బోధనలు ప్రపంచ ప్రజల శ్రేయస్సును కోరేవి. వాటిని పాటించడం, తోటివారికి తోడు పడడం ఎవరైనా చేయవలసిందే! ఏసుక్రీస్తు ఎవరికైనా ఎల్లవేళలా మార్గదర్శకుడే! అందుకే ఏసుక్రీస్తు దైవసుతుడు అయ్యాడు. స్తుతులను అందుకొంటున్నాడు. ఇంతటి కరుణామయుడు చరిత్రలో మరొకరు కానరారు. ఇతని ద్వారానే ఎవరైనా సరే దేవుని చేరగలుగుతారు. ఎందుకంటే ఇతడే సత్యము. ఇతడే జీవము, ఇతడే మార్గము కూడా.

కోట్లాది క్రైస్తవులు ఎంతో విశ్వాసంతో కొలిచే ఏసు నిజంగా ఆ ప్రభువే. అతని పేరుతో ఒక శకమే ప్రారంభమైంది. మానవలోకంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. దైవ సామ్రాజ్యానికి దారి ఏర్పడింది. ఆ దైవసుతుని పునరాగమనం కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.

## మీకు తెలుసా?

☆ 1709 ఇమ్మడి వీరచిక్కరాయల్, 1799 ముమ్మడి చిక్కరాయల్ పుంగనూరు ప్రాంతాన్ని పాలించారు.

☆ 1801 బ్రిటిష్ వారి పాలనలో పుంగనూరు కడప జిల్లాలో ఉండినది.

☆ 1802 - 1814 వరకు బ్రిటిష్ ప్రభుత్వం జమిందారుకు జీతభత్యములు ఇచ్చేది.

☆ 1842లో ముమ్మడి పెద్ద చిక్కరాయల్ మరిణించారు. ఇమ్మడి శంకర రాయల్ పసివాడు కావడంతో వీరి తల్లి రాణి చిన్నమ్మాజీ పాలించారు.

☆ 1860లో 'సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా ఇన్‌కౌన్సిల్' వారిచే జమిందారీకి 'సన్నదు' ప్రకటన.

☆ 1884లో రాజశేఖర్ రాయల్ వారికి బ్రిటిష్ ప్రభుత్వ సత్కారం.

☆ 1895 రాజా వీర బసవ చిక్కరాయల్ యశ్వంత్ బహద్దూర్ వారి పాలన.

వీరు "Companion of Indian Empire" అంటూ బ్రిటిష్ ప్రభుత్వం నుంచి మన్ననలు పొందారు.

☆ 1911లో రాజా సాంబసదాశివ చిక్కరాయల్ వారు (రాజా వీర బసవ చిక్కరాయల్ యశ్వంత్ బహద్దూర్ వారి కుమారుడు) 12 సంవత్సరాల పాటు దిగ్విజయంగా పాలించి 1923 వ సంవత్సరంలో కైలాస పదవి చెందారు.

వీరికి మగసంతానం లేకపోవడంతో

☆ 1923లో వీరి సోదరులు రాజా సోమశేఖర్ చిక్కరాయల్ యశ్వంత్ బహద్దూర్ వారు వంశపారంపర్యంగా హక్కుదారులుగా బ్రిటిష్ ప్రభుత్వం నియమించింది. తరువాత వీరి అనువంశీకులు రాజా వీర బసవ చిక్కరాయల్ యశ్వంత్ బహద్దూర్ వారు వారసులయ్యారు.(1895లో పేర్కొన్న ఇదే పేరు గల వారి మనుమడు).

☆ శ్రీ రాజా వీర బసవ చిక్కరాయల్ యశ్వంత్ బహద్దూర్ వారి ధర్మపత్ని శ్రీమతి రాణి సుందరమ్మణ్ణి గారు.

☆ ఈ పుణ్యదంపతులిరువురు పుంగనూరు నియోజక వర్గ శాసన సభ్యులుగా సేవలందించారు.



# కవితలు, గేయాలు

## డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

సౌజన్యంతో...

## దిగివచ్చినావా!

దిగి వచ్చినావా దిగివచ్చినావా
ఓ ఏసునాథా
దివి నుండి భువికి దిగి వచ్చినావా !
దిగి వచ్చినావా దిగి వచ్చినావా
ఓ దీన బంధూ
నింగి నుండి నేలకు దిగి వచ్చినావా !

పాపులకోసం నడిచొచ్చినావా
మనిషిగ మారి మా మధ్య కొచ్చావా
ఛీ కొట్టినా
సిలువేసినా
మమ్ముల క్షమించినావా
మాపై ప్రేమతో నెత్తురునే ధార బోసినావా !

ఆజ్ఞను మీరి ఆదాము చేసెను పాపం
ఆ పాపమె పండి మనిషికి తగిలెను శాపం
జాలి దలచినావు
ప్రేమ నింపి నావు
నీ రక్తాన్ని చిందించినావు
మా పెను పాపాన్ని దగ్ధం చేసినావు !

అణువణువున నిలిచినావు
అందరినీ అలరించావు
గొర్రెలము మేము కాపరివి నీవు
చీకటిలో ఉన్నాము వెలుతురే నీవు
కన రావయ్యా ఏసురాజా
కృపను కురిపించమయ్యా రాజాధిరాజా !



## కరుణామయుడు

ఈ లోకమంతా పాపంతో
నిండుకున్న నాడు
పుట్టుకొచ్చాడు ఏసునాథుడు
ఈ జగమంతా పాపంతో
అలల్లాడిన నాడు
దిగివచ్చాడు క్రీస్తుదేవుడు.

దయ చూపమన్నాడు
జాలి పడమన్నాడు
ప్రేమలేని బ్రతుకు వ్యర్థమన్నాడు
క్షమించలేని బ్రతుకు ఎందుకన్నాడు
ఈర్ష్యాసూయలు వలదన్నాడు
సేవ చేయడమే పుణ్యమన్నాడు.

పాపం వలదన్నాడు
పాపిని వదలి పెట్టమన్నాడు
పగలు సెగలు ఎందుకన్నాడు
పరుల మేలే తలవమన్నాడు
సిలువ వేసినా భరించినాడు
ఛిద్రం చేసినా నిబ్బరంగా నిలిచినాడు.

నవ్వుతునే రక్తాన్ని కార్చినాడు
ఆ రక్తంతో పాపాన్ని దహించినాడు
ముళ్ళ కిరీటమే ధరించినాడు
పూల దారినే మనకు చూపినాడు
లేడు అతనిని మించిన కరుణామయుడు
లేనే లేడు అతనిని మించిన దేవాధిదేవుడు.

## హల్లెలూయా!

పరిశుద్ధ ప్రభునకు హల్లెలూయా
పరమాప్త విభునకు హల్లెలూయా
సత్యమైన దేవునికి హల్లెలూయా
నిత్యమైన కాపరికి హల్లెలూయా.

నా వెనుక వచ్చువాడు
నా కంటే ప్రముఖుడు
దేవుని కుమారుడు
ఏసు రాకుమారుడు
అన్న యోహాను మాట నిజమాయెరా
పాడు పాపమంతా మటు మాయమాయెరా.

ఆదియందు వాక్యముండెను
ఆ వాక్యమే దేవుడై ఉండెను
ఆ దేవుడే వరపుత్రుడాయెను
ఆ పుత్రుడే మన మధ్య కొచ్చెను
రక్తాన్ని చిందించి పాపాన్ని చిదిమేసెను
పరిశుద్ధుడు తానై ప్రభువు చెంత కేగెను.

లోక పాపమంతా రూపు మాపినాడు
శోక భారమంతా తొలగించినాడు
మహిమలెన్నో చూపిన వాడు
మరణాన్ని కూడా జయించినవాడు
పరము నుంచి ఇహములోకి వచ్చిన వాడు
పరమాత్ముడు వాడు పరంజోతి వాడు.



## ఏసుదేవుడు

ఆకాశాన అతడే - సాగరాన అతడే
అంతటా అన్నిటా అతడే - అందరి గుండెలలో అతడే
ఆ ఏసు దేవుడే - ఆ దేవ దేవుడే.

పసి పాప కేరింతలో అతడే
పడుచుపిల్ల పలుకరింతలో అతడే
అమ్మ లాలి పాటలో అతడే
అయ్య కంటి చూపులో అతడే
ఆ ఏసు దేవుడే - ఆ దేవ దేవుడే.

వృద్ధురాలి ఓదార్పులో అతడే
యువకుడి ముందడుగులో అతడే
నడయాడే ఆశల సవ్వడిలో అతడే
ఫలియించే కలల పల్లకిలో అతడే
ఆ ఏసు దేవుడే - ఆ దేవ దేవుడే.

చీకట్లను చీల్చే వేకువ అతడే
చింతలను తీర్చే వేలుపు అతడే
సత్యం అతడే మార్గం అతడే
సత్యాన్ని మార్గాన్ని చూపే దేవుడు అతడే
ఆ ఏసుదేవుడే - ఆ దేవ దేవుడే.

పీల్చే గాల అతడే
తాగే నీరు అతడే
కడుపునింపే ఆహారమతడే
కోరిక తీర్చే కార్యరూపమతడే
ఆ ఏసు దేవుడే - ఆ దేవ దేవుడే.

## కృపగల తండ్రి !

కరుణతో సిలువను సైతం
కలువను చేసిన మహితాత్ముడు
కడుప్రేమతో పాపిని సైతం
పరమ పునీతుని చేసిన దైవసుతుడు
అవని నవతరించినాడు
అందరిని ఉద్ధరించినాడు.

జీవము వాడే మార్గము వాడే
దేవుని కడకు చేర్చువాడు వాడే
తలచిన చాలు పిలిచిన చాలు
చెంత చేరువాడు సేదదీర్చువాడు వాడే
ఏ పుణ్యఫలమొ యిటువచ్చినాడు
పాపాల భారము తీర్చిపోయినాడు.

ఆదిలోని వాక్యమే వాడు
ఆ దేవుని రూపమే వాడు
మనిషిగ వచ్చిన మాధవుడు
మనకై నిలిచిన రక్షకుడు
పరమశాంతి కాముకుడు ధవళ వస్త్రధారుడు
కడలిపై నడచిన వాడు మహాభిషిక్తుడు.

కృపగల తండ్రీ జోహారు
దయగల ప్రభువా జోహారు
చిరునవ్వుచాలు చింతలు తీర్చేవు
చిన్న మాట చాలు దరిచేర్చేవు.



## పుంగనూరు వైభోగము!

పసిడి వెలుగుల పరవశింపజేసిన
పరశురాముని సుక్షేత్రము పుంగనూరు
పుడమితల్లిని పులకరింపజేసిన
క్రీస్తు కృపకు నోచిన పుణ్య భూమి పుంగనూరు
మదిని దోచు పలు మసీదుల నింపుకుని
అందరిని అలరించిన పరమ పవిత్ర నేల పుంగనూరు
మూడు మతముల వారిన మురిపించి
ముచ్చటగా ఒక్కటిచేసిన చక్కని స్థలము పుంగనూరు.

పుంగనూరు వాల్మీకి నడయాడిన ఊరు
పుంగములు దండిగా తిరుగాడిన ఊరు
పుంగవృక్షముల సేదతీరిన ఊరు
పుంగమ్మతల్లి ధీటుగ ఏలిన ఊరు
నేటి మన పుంగనూరు
నేల మల్లేశ్వరుడి దీవెనల అలరారు.

విష్ణు క్షేత్రములు ఒక వంక
శైవ క్షేత్రములు ఒక వంక
శక్తి స్థలములు ఇంకొక వంక
ముక్తి తీర్థములు వేరొక వంక.

పలుచోట్ల నమాజులు వినిపించు మసీదులు
నలుదెసల వెలసిన క్రీస్తు ఆరాధనా మందిరములు
ఎల్లెడల దోచు సౌహార్ద్రరాగముల సామరస్యము
ఏమిరా ఈ పుంగపురి సకల వైభోగ సౌమనస్యము.

# మబ్బుల్లో క్రీస్తు

సిలువపై నిలుచుండి
చిరునవ్వు చిలికేవ
క్రోధాల మబ్బుల్లో
చంద్రుడై వెలిగేవ

కరుణామూర్తివి నిన్ను
కరకు చీలల గ్రుచ్చి
మానవత కేనాడో
మచ్చ తెచ్చినారు

నిన్ను తలచి జగతి
కన్నీరు కార్చింది
పన్నీటి జల్లుగా
ప్రేమలందించావు

మరచిపోలేదయ్యా
కరుణప్రేమక్షమలు
ఏనాడు లోకాన
ఏసయ్య రక్షలని

మరియమ్మా బిడ్డవో
మరి దేవ దూతవో
మానవాళికి నీవు
గొప్ప దేవుడైనావు.



- చెంచుల మురళీధర్